# జనసేన సభ్యత్వం - భద్రతకు ప్రామాణికం

**- క్షేత్రస్థాయిలో సభ్యత్వాలు నమోదు చేయాలి - ఉద్యమ స్ఫూర్తితో జనసేన సభ్యత్వం**
**- ఉద్యమంలా నమోదు చేయాలి - కర్నూలు పార్లమెంట్ ఇన్‌చార్జి చిలకం మధుసూదన్‌రెడ్డి**



**మంత్రాలయం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;** జనసేన సభ్యత్వం-భద్రతకు ప్రామాణికమని, క్షేత్రస్థాయిలో సభ్యత్వాలు నమోదు చేయాలని, ఉద్యమ స్ఫూర్తితో జనసేన సభ్యత్వం చేపట్టాలని కర్నూలు పార్లమెంట్ ఇన్‌చార్జి చిలకం మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంత్రాలయం లోని రాగసుధ ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కర్నూలు పార్లమెంట్ ఇన్‌చార్జి చిలక మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూఊ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో బలంబృతమైందని, అందరూ పవన్‌కళ్యాణ్ ఆదేశాలను తప్పనిసరిగా పాటిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ఒక ఉద్యమంలా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు మీ జీవితాలకు వెలుగు నింపుతుందని, జనసేన రాజకీయ పార్టీలో మీకు ప్రత్యేకమైన గుర్తింపునిస్తుందన్నారు. మీకు మీ కుటుంబానికి జనసేన పార్టీ భరోసా కల్పిస్తుందన్నారు. రూ.400 కట్టి సభ్యత్వ నమోదు చేసుకుంటే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా అర్హులవుతారన్నారు. అనంతరం మంత్రాలయం జనసేన పార్టీ ఇన్‌చార్జి వాల్మీకి బి.లక్ష్మన్న మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన పార్టీని గ్రామ గ్రామాన కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేసి బలోపేతం చేశామన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపడతామన్నారు. సమావేశానికి ముందు రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధధసూదన్‌రెడ్డి, మంత్రాలయం ఇన్‌చార్జి వాల్మీకి లక్ష్మన్నను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల జనసేన పార్టీ అధ్యక్షులు మార్కెట్ డైరెక్టర్ వీరారెడ్డి, పెద్దకడబూరు జనసేన పార్టీ మండలాధ్యక్షులు బజారప్ప, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు అలీబాష, మంత్రాలయం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బీవీ రవిచంద్ర, పెద్దకడబూరు మండల నాయకులు సయ్యద్, కోసిగి మండల నాయకులు గౌడగల్లు చంద్ర, అగసలదిన్నె గ్రామ అధ్యక్షుఉ నాగరాజు, తోవి తిక్కయ్య, ఈరప్ప, ఎర్రిస్వామి, బాపురం చెన్నారెడ్డి, కంసాలి విశ్వనాథ్, బి.రాఘవేంద్ర, వరప్రసాద్, మంత్ఆలయం మండల నాయకులు లోకేష్, 250 మందికి పైగా కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విబిజి రాంజీ ఏప్రిల్ ఒకటి నుండి అమలు..!

**: ఇక నుంచి ప్రతి కుటుంబానికి 125 రోజులు పని దినాలు కల్పిస్తాం : ఏపీవో చంద్రశేఖర్**



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో ఇకనుండి విబిజి రాంజీ పేరు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అమల్లోకి వస్తుందని ఈ పేరుతోనే గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పనులు కల్పించడం జరుగుతుందని ఏపీవో చంద్రశేఖర్ అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఇటీవల ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని మార్పు చేసి వి బి జి రాంజీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు నీటి భద్రత వ్యవసాయానికి మద్దతు గ్రామీణ మౌలిక సదుపాయాలు, రహదారులు కనెక్టివిటీ, జీవనోపాధి తదితర అంశాలకు ప్రాధాన్యమిచ్చు అన్ని పనులు వి బి జి రాంజీ నందు చేపట్టడం జరుగుతుందన్నారు డిజిటల్ వ్యవస్థ ద్వారా కూలీల హాజరు చెల్లింపులు నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా రైతుల ప్రయోజనాల కోసం 60 రోజుల వరకు పనులు నిలిపియడం జరుగుతుందని దీంతో రైతులకు ఉపయోగకరంగాను వ్యవసాయానికి ప్రోత్సహించే విధంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎస్ లక్ష్మన్న ఈసీ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# జీ రాంజీ పథకం ద్వారా అర్హులకు ఉపాధి

**: ఎపిడి లోకేష ..**



**కోసిగి, ఫిబ్రవరి 27, ప్రభాతవవార్త :** గ్రామాల్లోని అర్హులైన వారందరికీ ఉపాధి లభించేలా జీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ జీరామ్ ఉపాధి పథకంలో 100 రోజుల పనులను 125 రోజులకి ప్రభుత్వం పెంచిందని ఎపిడి లోకేష్ తెలిపారు.. కోసిగిలోని సమావేశ భవనంలో వికసిత్ భారత్ జీ రామ్ ఉపాధి పథకంపై ఎపివో ఖాలీక్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎపిడి లోకేష మాట్లాడుతూ మండలంలోని 28 పంచాయతీలలో మార్చి 31వ తేది లోపు గ్రామంలో అందరికీ ఉపాధి కల్పించాలని, అధిక మొత్తంలో కూలీలలకు ఉపాధి కల్పించిన వారికి సన్మానాలు చేయడం జరుగుతుందన్నారు.. గ్రామాల్లో అందరికి ఉపాధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వివరించారు.. అందరికి ఉపాధి కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు కృషి చేయాలని ఆయన తెలిపారు.. అలాగే ఉపాధి పథకంపై పేరు మార్పు మరింతగా మండల స్థాయిలో గ్రామాల్లో అవగాహన కల్పించేలా సభలు నిర్వహించాలన్నారు.. అలాగే వికసిత్ భారత్ జీ రామ్ పథకం ద్వారా ఎక్కువ పనులను చేసుకుని శ్రామికులు జీవన ప్రమాణాలను పెంచుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేటీలు, పాల్గొన్నారు..

# మార్చి 1న నిర్వహించే గురుకులం ప్రవేశపరీక్షలకు ఏర్పాట్లు చేశాం..

**వెల్దుర్తి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**

ఏపి రాష్ట్ర వ్యాప్తంగా గల డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయాల ప్రవేశపరీక్ష మార్చి1వ తేదిన ఉదయం 9.30 నిమిషాల నుంచి 11.00గంటల వరకు 5వ తరగతికి,మధ్యాహ్నం 12.00గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు ఇంటర్మీడియట్,మధ్యాహ్నం 3.00గంటల నుంచి సాయంకాలం 4.30గంటల వరకు ఐఐటి,నీట్ విద్యార్థులకు జరుగుతుందని డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం వెల్దుర్తి ప్రిన్సిపాల్ జి.లక్ష్మీప్రసూన తెలిపారు.అదేవిధంగా ఇదే గురుకులంలో మిగిలివున్న 6,7,8,9,10తరగతుల సీట్ల భర్తీకై మార్చి8న 6,7తరగతులకుఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు,8,9,10తరగతులకు మధ్యాహ్నం 2 నుంచి 3.30 నిమిషాల వరకు జరగనుందని ధరఖాస్తు చేసుకున్న వారు హాల్‌టికెట్స్‌ను వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మాట్లాడుతూ మార్చి1కు సంబంధించి గురుకులంలో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

# అమరావతి నగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**- వార్డులో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు - మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ**



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో రూ.8 లక్షలతో కొత్త సీసీ రోడ్డు పనులను శు క్రవారం మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే పార్థసారథి నమ్మి పార్టీ మారినప్పుడు చాలామంది చాలా రకాలుగా మాట్లాడారని, అయినా తాము ధైర్యం కోల్పోకుండా పట్టుదలతో వార్డు అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామన్నారు. ఇందుకు నిదర్శనం ఇప్పటికీ రూ.32 లక్షల ఖర్చుతో 3 రోడ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే రూ.52 లక్షల ఖర్చుతో డ్రైనేజీ పనులు ప్రారంభించిన పనులు కొనసాగుతున్నాయన్నారు. ఇవన్నీ కూడా తాము నమ్మి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వెంట నడవడం వల్లనే సాధ్యమవుతున్నాయన్నారు. త్వరలోనే మరికొన్ని కొత్త పనులు ప్రారంభిస్తామని తెలిపారు. తమను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు, ఈ వార్డుకు ఎంత చేసినా ప్రజల రుణం తీర్చుకోలేమని లలితమ్మ తెలియజేశారు. బీజేపీ నాయకులు వెల్లాల మధుసూదనశర్మ, పరశురాం, బాషా, అశోక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆదోని మిల్టన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**- విద్యార్థుల అద్భుత ఆవిష్కరణలు**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని మిల్టన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన ప్రదర్శన) అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను పాఠశాల కరస్పాండెంట్ రమేష్‌బాబు, విశ్రాంత హెచ్‌ఎం డి.మోహన్‌రావు, వెంకటేష్, నాగరాజ్‌లు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. సందర్శకులను కట్టిపడేసేలా ఆవిష్కరణలు ఉన్నాయని పలువురు వక్తలు కితాబిచ్చారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం గాకుండా నిత్య జీవితంలో ఉపయోగపడే సరికొత్త ప్రయోగాలతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ముఖ్యంగా పెడల్ లేని సైకిల్..... ఏమాత్రం శ్రమ లేకుండా పెడల్ తొక్కాల్సిన అవసరం లేకుండానే ముందుకు వెళ్లే సైకిల్ విద్యార్థులు రూపొందించారు. ఇది సందర్శకులందరి దృష్టిని ఆకర్షించింది. సర్వింగ్ రోబోట్... సాంకేతికతపై తమకున్న పట్టును నిరూపిస్తూ విద్యార్థులు ఒక అద్భుతమైన రోబోట్‌ను తయారు చేశారు. ఇది ఎవరి సాయం లేకుండా స్వయంగా కదులుతూ అతిథులకు కూల్ డ్రింక్స్, ఇతర వస్తువులను సరఫరా చేస్తూ అందరినీ అబ్బురపరిచింది. ఎలక్ట్రిక్ సైకిల్, క్యాపిటల డిటెక్టర్ ఇలా పలు ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సులోనే ఇలాంటి వినూత్న ప్రయోగాలు చేయడం గర్వకారణమని, వారికి మరిన్ని అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

# నేడు జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**దేవనకొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలోని పీఏసీఎస్ సొసైటీ ఫంక్షన్ హాల్‌లో శనివారం మధ్యాహ్నం 1 గంటకు జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి తెర్నెకల్ వెంకప్ప శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి (కర్నూలు పార్లమెంట్ ఉద్యమి సభ్యత్వ పర్యవేక్షకులు), జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ చింత సురేష్‌బాబు పాల్గొంటారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ దస్తగిరయ్యస్వామి ఉరుసు

**దేవనకొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;** మండలంలోని కరిడికొండ గ్రామంలో శ్రీశ్రీశ్రీ దస్తగిరయ్యస్వామి వారి ఉరుసు వేడుకలు శుక్రవారం గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశరు. శనివారం జియారత్ కార్యక్రమం ఉంటుందని గ్రామపెద్దలు తెలిపారు.

# ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలను దర్శించుకున్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి



**హొళగుంద, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;** రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలను టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద్‌గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు దర్గాలో ప్రత్యేక ఫాతేహాల్ నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వమత సౌభ్రాతృత్వానికి ఈ దర్గాలు నిలయాలని కొనియాడారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. భక్తిభావంతో నిర్వహించిన ఈ పర్యటనలో స్థానిక టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అలరించిన కామన్న వేడుకలు



**హొళగుంద, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;** అనాదిగా ఆచరిస్తూ వస్తున్న కామన్న వేడుకలు శుక్రవారం మండలకేంద్రమైన హొళగుందలో ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానికంగా ఉన్న విరక్తమఠం పరిసర యువకులు, పెద్దల సహకారంతో ఈ వేడుకలు మొదలు కాగా మొదటిరోజు యువకులు ఆడవేషాలు ధరించి, మేటి కుంభోత్సవాలతో పాటు బలిదాన వేషాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. హోలీ పున్నమిని పురస్కరించుకుని ప్రారంభించిన ఈ వేడుకలో వారం రోజులపాటు అనేక రకాల హాస్య సన్నివేశాలను ప్రదర్శించి ప్రజలను కడుపుబ్బ నవ్వించనున్నారు. పాతకాలపు సాంప్రదాయాలు కాల రాసుకుపోతున్న ఈ తరుణంలో గ్రామానికి చెందిన విరక్తమఠం పరిసర ప్రాంతంలో నివాసముంటున్న యువకులు కుట్టిదరే కుట్టమ్మ, ఇల్లిబా సంగయ్య, కూతురి కాన్పు కష్టలు, సన్యాసులు, వరుడి అన్వేషన, శోభనం, కామన్న భార్యల కష్టాలు, కామన్న దహనం ఇలా పలు హాస్య సన్నివేశాలను ప్రదర్శించనున్నారు. ముగింపు రోజున కామన్న దహనం, మజ్జిగ బండ్లు, ఏనుగు, ఒంటెల ఊరేగింపు, పెళ్లి, శవం ఊరేగింపు తదితర కార్య క్రమాలతో ముగించి చివరి రోజు హోలీ పండగను ఘనంగా జరుపుకుంటామని యువకులు తెలిపారు.

# విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేదే సైన్స్

**- భవిష్యపాఠశాలలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన**



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని బండిఆత్మకూరు మండల సబ్ ఇన్‌సె ్పక్టర్ జగన్‌మోహన్, మండల విద్యాశాఖాధికారి యశోధ అన్నారు. ఈమేరకు స్థానిక బండిఆత్మకూరులోని భవిష్యపాఠశాలలో శుక్రవారం కరస్పాండెంట్ వరప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ ఇన్‌స్పెక్టర్ జగన్‌మోహన్ హాజరయ్యారు. రిబ్బన్ కట్‌చేసి విద్య వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్య వైజ్ఞానిక ప్రదర్శనలోని ప్రతి అంశాన్ని విద్యార్థిని విద్యార్థులతో ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థిని విద్యార్థులకు కూడ ఇంత నాలెడ్జి ఉండడం ఆనందం అనిపించిందన్నారు. పట్టణాల్లో లక్షలాది రూపాయలు వెచ్చించిన ఇలాంటి సంఘటనలు కనబడవన్నారు. దాదాపు 60 విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు పాఠశాల సిబ్బంది విద్యార్థులచే ఏర్పాటు చేయడం విద్యార్థుల మేధస్సును పదును పెట్టేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని కరస్పాండెంట్ వరప్రసాద్‌రెడ్డి పాఠశాల సిబ్బందిని సబ్‌ఇన్‌స్పెక్టర్ జగన్‌మోహన్ అభినందించారు. ఈ విద్య వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించేందుకు నంద్యాల వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు రావడం విశేషం, కూలీ నాలి చేసుకొని తమ పిల్లలను చదివించుకుంటూ ఈరోజు తమ పిల్లలను విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో అలవోకగా పలు అంశాలపై వివరించడం ఎంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థిని విద్యార్థులు సైతం చదువుకునే విధంగా ఫీజుల రాయితీతో చక్కటి అహ్లాదకరమైన వాతావరణంలో అన్నిసౌకర్యాలు కల్పించి పాఠశాలను ఏర్పాటుచేయడం విద్యార్థుల భవిష్యత్తుకోసమేనని విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం భవిష్య పాఠశాల పనిచేస్తుందని కరస్పాండెంట్ వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా వచ్చిన సబ్ ఇన్‌స్పెక్టర్ జనగ్‌మోహన్, విద్యాశాఖాధికారి యశోధలను కరస్పాడెంట్ ఘనంగా మెమోంటో అందించి సత్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధాయులు జయగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎంహెచ్ఓ కు యు.పి.హెచ్.సి సిబ్బంది వినతి పత్రం



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** బుధవారం అన్ని యూపీఎస్సీలు లో మెడికల్ ఆఫీసర్లకు యూపీఎస్సీ ఉద్యోగులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈరోజు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కర్నూలు ఇంచార్జి డి ఎం అండ్ హెచ్ ఓ భాస్కర్ తన ఆఫీసులో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలియజేశారు ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఏకతాటిపై నిలబడి పోరాడే స్ఫూర్తితో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సాయికుమార్ ఎస్ఎన్ శరత్ చంద్ర ఎల్ టి బసవన్న ఎస్ ఎన్ సురేష్ ఎల్టి చంద్రశేఖర్ ఎల్టి పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల.. బొలోరో వాహనం.. బోల్తా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** 22 మందిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పుటకలమర్రి గ్రామానికి చెందిన 45 మంది వ్యవసాయ కూలీలు పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామంలో మొక్కజొన్న కోత కోసేందుకు ఉదయం ఆరు గంటలకే గ్రామం నుంచి బయలుదేరారు. గ్రామానికి సమీపాన ఉన్న కర్నూలు బళ్ళారి రోడ్డుకు డ్రైవర్ అతి వేగంతో మలుపు తిప్పగా దీంతో కంట్రోలు తప్పి బోలోరో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన 22 మందిలో చంద్ర, సువర్ణ, యువరాజ్, అశోక్, రాఘవేంద్ర, రంజిత్, నాగరాజు, మునిరంగమ్మ, అరవింద్, పవన్‌కుమార్, వీరేష్, వెంకట్రాముడు, లక్ష్మన్న, జయలక్ష్మి, లక్ష్మి, హనుమంతమ్మ, నారాయణ, చిన్న ముసళ , రామలక్ష్మి, లక్ష్మన్, లక్ష్మినారాయణ, రంగస్వామి, అశ్వినిలను నాలుగు అంబులెన్స్‌లలో ఆదోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు సి.ఐ.గంగాధర్ తెలిపారు. భధితుడు వీరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ. తెలిపారు.

# నల్లమల్ల పెద్ద పులుల అభయారణ్యంలో..

**(మొదటి పేజీ తరువాయి ) :** **సుప్రీంకోర్టు ఆదేశాలు.. పక్కా అమలు...!?**
వుంటుందో, లేము,అయినా మంచినే కోరుకున్నదాము. సనాతనధర్మ ప్రాముఖ్యమా లేక వన్యప్రాణి ప్రాము ఖ్యమా అన్నది వేచి చూడాల్సిందే అని వన్య ప్రాణి ప్రేమికులు ఎదురుచూస్తున్నారు చూస్తున్నారు, ఎందుకంటే వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972,బయో డైవర్సిటీ కన్సర్వేషన్ యాక్ట్ చాలా పకడ్బందీగా అమలు లో ఉంది, వీటి... ప్రకారం అడవిలో అక్రమ ప్రవేశం ఒక నేరంమే అవుతుంది. నల్లమల అడవి ప్రాంతంలో పాదయాత్రగా శ్రీశైలానికి గత మహా శివరాత్రి బ్రహ్మోత్స వాలు సందర్భంగా యెన్నో తెలియని సంఘటనలు పునరావృతం అయిందని ఎంతోమంది విశ్లేషకులు అభిప్రాయపడ్డారు . దీంతో త్వరలో శ్రీశైలంలో జరగబోయే ఉగాది బ్రహ్మోత్సవాలకు కన్నడ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నది.జిల్లా ఉన్నతాధికారుల ఆశయం నిస్వార్థం కోసం నిజాయితీగా సుప్రీంకోర్టు ఆదేశాలతో దళిత ఫీల్డ్ డైరెక్టర్ అమలు చేస్తే వెంటనే అధికారిపై అటవీశాఖ రాష్ట్ర ఉన్నత అధికారులు బదిలీ వేటు వేశారు సుప్రీంకోర్టు ఆదేశాలతో అటవీశాఖ చట్టాలు పక్కాగా అమలు చేస్తారా... లేక నల్లమలలో పెద్దపులి ఆవాసాలు వన్యప్రాణుల సంరక్షణ ఏమైనా పరవాలేదు అనుకోని అటవీశాఖ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం..

# బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం



**బనగానపల్లె ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** :పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో జాతీయ విజ్ఞాన దినోత్సవం( నేషనల్ సైన్స్ డే) సందర్భంగా ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . కార్య క్రమంలో భాగంగా సైన్స్ అంశాలపై బాలిక లకు ముగ్గుల పోటీలు మరియు విద్యార్థుల చే తయారు చేయ బడిన రకరకాల సైన్స్ మోడల్స్,ప్రాజెక్ట్ వర్కుల ప్రదర్శన , సైన్స్ క్విజ్, పలు సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది ఫోటో సెషన్, సి వి రామన్ గారి చిత్ర పటానికి పూలమాల తో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో హెడ్మాస్టర్ ప్రసాదరావు గణిత శాస్త్ర అధ్యాపకుడు శ్రీనివాస్ రెడ్డి మరియు సైన్స్ ఉపాధ్యాయ బృందం పద్మావతి,నీలిమ, రేణుక,విజయలక్ష్మి,సుబ్బలక్ష్మి, జ్యోతి ,శివ నాగేశ్వర రావు లతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. ఎం ఈ ఓ స్వరూప మరియు పిఎస్ హెడ్మాస్టర్ లు నూర్ మొహిద్దిన్, విజయ లక్ష్మీ లు మరియు వారి పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు వారి పాఠశాల విద్యార్థులు కూడా ప్రదర్శనలు తిలకించడం జరిగింది.

# అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ తనిఖీ..



**కర్నూల్ లీగల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కబర్ది సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం కర్నూలు లోని అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న ఆహారం,వసతి సదుపాయాలను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పిల్లలకు ఎవరికైనా న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమించి వారి కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. అనంతరం ఆ కాంపౌండ్ లోనే గల జువెనైల్ జస్టిస్ బోర్డు ఆఫీస్ మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కార్యాలయంలో సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు పిల్లల పట్ల తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాష, సిడబ్ల్యూసీ ఛైర్మన్ జుబేదాబేగం, ఇంచార్జి జువే నైల్ జస్టిస్ బోర్డు ఛైర్మన్ సరోజనమ్మ , మెంబెర్స్ సునీత మాధవి, న్యాయ వాది లక్ష్మీనారాయణ ఆయా సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు కృషి..



**చాగలమర్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ః** వచ్చే సంవత్సరం 2026-27 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు కృషిచేస్తున్నట్లు పీఆర్టీయు ఉపాధ్యాయం రాష్ట్ర కౌన్సిలర్ రవీ ంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను తెలియజేస్తు పిఆర్టీయు మండలశాఖ ప్రచురించిన ప్రచార కరపత్రాలను వివిధ పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. అనంతరం చాగలమ ర్రి పట్టణంలోని పలు కాలనీల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను వివరిస్తు ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలల్లో చేరి మీ పిల్లల బంగారు బాట వేసుకోండని తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అంజనేయరెడ్డి, నారాయణమూర్తి, బాష, రవిప్రకాష్‌రెడ్డి, దాదాపీర్, శివరామచంద్రన్, నాగేంద్ర, రామకృష్ణ, లక్ష్మయ్య, దస్తగిరి రవిశంకర్‌రెడ్డి, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ సబ్ జైల్లో విజిటర్స్ బృందం పరిశీలన



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ః** ఆళ్లగడ్డసబ్ జైలును శుక్రవారం బోర్డు అఫ్ విజిటర్స్ బృందం పరిశీలించారు. జిల్లా మండల లీగల్ సెల్ చైర్మనన అమ్మన్నరాజ ఆధ్వర్యంలో బృందం సభ్యులు సబ్ జైలును పరిశీలించి ఖైదీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు అదేశాల మేరకు జిల్లాలోని ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్, నందికోట్కూరు,నంద్యాలలో ఉన్న రిమాండ్ ఖైదీల సమస్యలు తెలుసుకునేందుకు కమిటీ ఏర్పాటు చేశామన్నారు. బృందం అధికారులు ప్రతినెల సబ్ జైలును తనిఖీచేస్తు ఖైదీల సమస్యలు సంక్షేమం, న్యాయపరంగా విద్య, ఆరోగ్య పరంగా సమస్యలు ఏమైనా తమదృష్టికి తీసుకురావాలని కోరారు. ఇంచార్జి సూపరింటెండెంట్ షేక్ బాబు, సోషల్ వెల్ఫేర్ అధికారి ఖాదర్ వుసేన్, ఇండస్ట్రియల్ డిపార్టుమెంట్ అధికారి సుజన, చంద్రశేఖర్, ఎంఈవో శోభా వివేకవతి, తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, వ్యవసాయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ నగినా, వైద్యధికారి శివమోహన్, న్యాయవాదులు షకినా బేగం పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై ప్రజల్లో అవగాహన సదస్సులు

**: ఆత్మకూరు ఎంపీడీవో నాగేంద్రుడు**



**ఆత్మకూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై ప్రజల్లో ఉన్న అపోహాలు తొలగిస్తామని ఎంపీడీవో పి.నాగేంద్రుడు, ఏవో సయ్యద్ ఉమ్మర్ ,ఏపిఓ నాగార్జున (ఐటిడిఏ) తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గోడ పత్రికలు విడుదల చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో నాగేంద్రుడు మాట్లాడుతూ.. కొత్త చట్టంలో భాగంగా వేతనాలు ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తారని, 100 రోజుల పనిదినాలను 125 రోజులకు పెంచారని చెప్పారు. 100 రోజులు పని దినాలు పూర్తి చేసిన శ్రామిక కుటుంబాలను సన్మానిస్తారని చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు చేయ నున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ఈ కార్యక్రమం జరుగుతుంది. 01 వ వారములో ఉపాధి హామీ పథకం పేరు మార్పు పై ఉన్న అపోహలు తొలగించనున్నట్లు తెలియజేశారు. 02 వ వారము శ్రామికుల హక్కుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత ప్రతిజ్ఞ రూపంలో తెలియజేయడం జరుగుతుందన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో ఉండే ఉపాధి శ్రామికులకు సకాలంలో వేతనాలు చెల్లింపులు చేస్తారని భరోసా కల్పిస్తున్నారు. 03వ వారము ప్రతి గ్రామ పంచాయతీలో రచ్చబండ ఏర్పాటు చేసి గ్రామసభ నిర్వహించి పెద్దలు, ప్రజలు, రైతులతో చర్చించడం జరుగుతుందన్నారు. 04వ వారము గ్రామ సర్పంచ్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్ వాడి సిబ్బంది, ఉపాధి హామీ పథకం శ్రామికులు ర్యాలీ నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.విద్యార్థులకు చిత్ర లేఖనంతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 05 వ వారము మండల స్థాయిలో ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ప్రజా ప్రతినిధులకు వి.బి.జి.రాంజీ చట్టంపై గ్రామ, మండల స్థాయిలో చర్చలు ఉంటాయన్నారు. 06వ వారము ఉపాధి హామీ పథకం లో 100 పూర్తి చేసిన శ్రామికుల కుటుంబాలు సన్మానించడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో ఐటిడిఏ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సామాజిక తనిఖీలో రూ.1,38,944 లు రికవరీ

**- డ్వామా పీడి మాదవిలత**



**తుగ్గలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై చేపట్టిన సామజిక తనిఖీ ప్రజా వేదికలో రూ.1,38,944లు రికవరీకి ఆదేశించడం జరిగిందని డ్వామా పీడి మాధవిలత తెలిపారు. శుక్రవారం స్తానిక ఉపాధి హామీ పథకం కార్యాలయ ఆవరణంలో 19వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సంధర్భంగా డ్వామా పీడి తెలిపిన వివరాల మేరకు 01.04.24 నుండి 31.03.2025 సంవత్సరానికి మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో చేసిన వివిధ పనులను ఎస్ఆర్పీ కాంతయ్య తమ డిఆర్పీలు శివశంకర్, మల్లికార్జున, సుధాకర్ క్షేత్రస్తాయిలో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వెలువడిన అంశాలను నివేదిక రూపంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 19వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను వివరించారు. అందులో భాగంగా ఉపాధిహామీ పథకంలో మండలంలో జరిగిన పనులకు సంభంధించి రూ.1,38,944లు రికవరీ చేసేందుకు ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఇందు మొత్తంలో రూ.18 వేలు పెనాల్టీగా వేయడం జరిగిందన్నారు. అనంతరం పీడి ఉపాధి సిబ్బంది ప్రజలతో కలిసి విబి జి.రాంజీ పథకం ద్వారా చేపట్టనున్న పనులపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏపీడి లోకేష్, ఏపిడీ లక్ష్మన్న, ఏపివోలు రామకృష్ణ, హేమసుందర్, ఈసీ రాజశేఖర్, పలువురు టెక్నికల్ అసిస్టెంట్లు, ఎఫ్ఏలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఛలో విజయవడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**పత్తికొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపీడబ్ల్యూజే ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర నాయకులు నాగలింగన్న, నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు చిన్నారెడ్డి, రాముడు, ట్రెజరర్ తుగ్గలి శ్రీనువాసులు పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కమిటీ ఆదేశ్యాల మేరకు ఛలో విజయవాడ పోష్టర్లను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతు జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికై ఏపీడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర కమిటీ విజయవాడలో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రధానంగా జర్నలిస్టు లందరికి అక్రిడేషన్,పెన్సన్ సౌకర్యం, ఇళ్ళ స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఏపీడబ్ల్యూజే ఎఫ్ నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతుందని, కావున జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం వారు తెలిపారు.

## నోట్ పుస్తకాలు పంపిణి చేసిన వైసిపి నాయకులు



**పత్తికొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు నోట్ పుస్తకాలు, పెన్నులు ఇవ్వగా వాటిని మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణంలోని ఆది ఆంధ్ర స్కూల్లో వైసిపి నాయకులు వాటిని చిన్నారులకు అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు, వైసిపి బీసీ సెల్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, మేధావుల విభాగం అధికార ప్రతినిధి శ్రీరంగడు, వైసిపి మండల కన్వీనర్ కారం రాజు, పెన్సనర్ల విభాగం అధ్యక్షుడు మైనార్టీ నాయకులు టి.ఎం.డి,.హుస్సేన్, పార్టీ నాయకులు లలిత రామచంద్ర, షాధిఖానా కమిటీ మాజీ చైర్మన్ హనీఫ్, వార్డు మెంబరు మహమ్మద్, క్రిష్టియన్ మైనార్టీ తాలుకా అధ్యక్షుడు దేవన్న, ఎంపిటిసి గణపతి, బుగ్గ తాండా సర్పంచ్ రంగనాయక్, వార్డు మెంబరు టైలర్ రంగన్న, జూటూరు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఏ.ఎల్ జాతీయ కార్యదర్శిగా అజయ్ కుమార్



**ఆదోని విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంఘం ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటును పొంది ఐ ఏ ఎల్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన అజయ్ కుమార్ గారిని పలువురు న్యాయవాదులు అభినందించారు ఆయన ఆదోనికి వచ్చిన సందర్భంగా జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు ఎస్ సుదర్శన్ బారసోసియేషన్ సభ్యులు కే విజయభాస్కర్ రెడ్డి మండల కార్యదర్శి రాజు ఎల్ఐసి శేషన్న తదితరులు అజయ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## వీధిలైట్ల ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం




**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న వీధిలైట్ల ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ సమస్యలపై కీలక సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (ఐఎన్టీయూసీ) నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న ముఖ్య అతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఐఎన్టీయూసీ నగర అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్ అధ్యక్షతన సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్ట్రికల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. వేతనాలు, భద్రతా చర్యలు, పనిభారం, క్రమబద్ధీకరణ వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి, త్వరలోనే కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తామని జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్‌తో పాటు సురేష్, సాదిక్, రామాంజనేయులు, ప్రవీణ్ కుమార్, దేవదానం తదితర మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కోట్ల రాక

**బేతంచెర్ల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి ఎంబాయి గ్రామానికి రానున్నట్లు మండల టీడీపీ నాయకులు శుక్రవారం తెలిపారు. గ్రామంలోని అర్హులైన వృద్ధులు, దివా ్యంగులు, వితంతువులకు మంజూరైన పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణి చేయనున్నట్లు వారు తెలిపారు.

## వైభవంగా సుంకులమ్మ విగ్రహాప్రతిష్ట వేడుకలు



**క్రిష్ణగిరి, ఫిభ్రవరి 27, ప్రభాతవార్త :** మండల పరిదిలోని బోయబొంతిరాళ్ల గ్రామంలో శుక్రవారం రోజు సుంకులాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.విగ్రహామూర్తులను నవదాన్యాలతో తీసి గ్రామోత్సవం అనంతరం పరిశుద్దమైన నదీజలాలతో పసుపు,కుంకుమ,నారీకేళా,జల పుష్పాలతో అభిషేకాలు నిర్వహించారు. తదనంతరం వేదమంత్రోచ్ఛరణాల చదువుచుండగా, మంగళ వాయిద్యాలు సంగీతము పలుకుచుండగా, భక్తులు జేజేలు పలుకుచుండగా విగ్రహా ప్రతిష్ట వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను తిలకించడానికి గ్రామంలో పిల్లలు,మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని ప్రతిష్ట ఉత్సవాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న భక్తాదులకు అన్నదాన వితరణ కార్యక్రమంను గ్రామపెద్దలు, ఉత్సవ కమీటీ సభ్యులు నిర్వహించారు.

## క్రిష్ణగిరి రిజర్వాయరు చేపల వేలం పాట నిర్వహించిన అధికారులు



**క్రిష్ణగిరి, ఫిభ్రవరి 27, ప్రభాతవార్త :** క్రిష్ణగిరి రిజర్వాయరు చేపల పెంపకంనకు వేలం పాటను శుక్రవారం రోజు మత్యశాఖ అదికారులు నిర్వహించారు. ఈ వేలం పాటలో పెనుమాడ గ్రామానికి చెదిన బజారి రూ1,25,000 పాట పాడి వేలంలో దక్కించుకున్నట్లు మత్యాశాఖ అదికారులు ఫిష్ డెవలప్‌మెంట్ గాజులదిన్నె ప్రాజెక్టు అధికారి నాగరాజు,యఫ్.డి.ఓ కర్నూలు అధికారి మద్దిలేటి, వి.యఫ్.ఏ పందికోన రిజర్వాయరు అదికారి చంద్రకళా తెలిపారు. వేలం పాటలో దక్కించుకున్న వారు చేపలను జూన్30తారీఖున లోపల వారు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ నిభందనలకు మేరకు టెండరు వేసిన వారు నడుచుకోవాలన్నారు.

## పాడిచెత్తకు బదులుగా అమార వస్తువులు పంపిణీ

**కోవెలకుంట్ల, పిబ్రవరి 27,ప్రభాతవార్త :** స్వచ్ఛ అంంద్రా, స్వర్ణాంద్రాలో బాగంగా పోడిచెత్తకు బదులుగా మీకు ఇంటికి ఉపయోగపడే వస్తువులను ప్రభుత్వం పంపినీ చేస్తుందని యంపిడిఓ వరప్రసాదు చెప్పారు. శుక్రవారము అయన విలేకర్లతో మాట్లాడుతూ స్వచ్ఛఅంద్రా, స్వర్ణాంద్రా కార్యక్రమంలో బాగంగా స్వచ్ఛ రథము మీమీ గ్రామాలకు వస్తుందని చెప్పారు. ఈ స్వచ్ఛ రథము మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తుందని చెప్పారు. అ రథము మీ గ్రామాలకు వచ్చినపుడు మీ ఇళ్లల్లోఉన్న పొడి చెత్త కిందకు వచ్చు ఇనుము, ,పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ బాటిల్స్, గాజు బాటిల్స్ స్టీల్ వస్తువులు అల్యూమినియం వస్తువులు మొదలగు వ్యర్థసామాగ్రి స్వచ్ఛరథానికి అప్పగిస్తే వాటికి బదులుగా మీకు ప్రభుత్వం నిర్దేశించి రేటు ప్రకారము కొబ్బరినూనె బాటిల్స్, సర్ఫ్‌ప్యాకెట్లు, బట్టల సబ్బులు, స్నానాల సబ్బులు, టీ, మరియు కాఫీ, ప్యాకెట్లు, లేసు ప్యాకెట్లు, పేస్ట్,షాంపు ప్యాకెట్లు , పెద్దఉల్లిపాయలు పెన్నులు, పెన్సీలు, గోదుమ పిండివేరుశనగ, మినుముగుండ్లు, కందిపప్పు, మొదలుగు వస్తువులు అందించడము జరుగుతోందని చెప్పారు. కావున మండలంకు యందలి స్వచ్ఛరథం వచ్చినప్పుడు ఈ పొడి చెత్తకు సంబందించిన వ్యర్థములు నిర్వహణ బాగముగా ఈ స్వచ్ఛ రథము యొక్క సేవలు వినయోగించుకుని పొడిచెత్త నిర్వహణలో బాగాస్వాములు కావాలని యంపిడిఓ వరప్రసాదు కోరారు.

## మార్చి 4న వాహనాల వేలం

**- ఎస్ఐ ఈశ్వరరావు**



**హాలహర్వి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;** హాలహర్వి మండలంలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలను మార్చి 4వ తేదీన వేలం నిర్వహిస్తున్నట్లు హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ కేసుల్లో వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 4న వాహనాలను వేలం వేస్తామన్నారు. ఇందులో 3 కార్లు, 44 ద్విచక్ర వాహనాలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను పరామర్శించిన టీడీపీ ఇన్‌చార్జి సోదరులు





**మంత్రాలయం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;** మాధవరం-ఆదోని ప్రధాన రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంత్రాలయం టీడీపీ పార్టీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణరెడ్డి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితా విద్యార్థులను శుక్రవారం పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అవసరమైన చికిత్సకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయుకలు హుసేని, మైబు, పోలి వీరేష్ పాల్గొన్నారు.

**- ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను పరామర్శించిన టీడీపీ సీనియర్ నాయకులు**

మాధవరం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మరియు రైతు కూలీలను టీడీపీ సీనియర్ నాయకుడు కృష్ణమోహన్‌రెడ్డి, టీడీపీ పార్టీ మంత్రాలయం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు అమరనాథ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారి గ్రామ నాయకుడు రామయ్య, మాధవరం గ్రామ నాయకుడు మంచాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## 14వ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని కోర్టులో మార్చి 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలజి జిల్లా అదనపు సివిల్ జడ్జి అమ్మన్నరాజ కోరారు. శుక్రవారం స్థానిక కోర్టులో వివిధ శాఖల అధికారులు పోలీసుల అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న క్రిమినల్ తగాదాలను కక్షిదారులు మధ్యవర్తిత్వం ద్వారా రాజీ కావచ్చున్నారు. పోలీసులు కక్షిదారులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శైలజా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, సిపి శివ ప్రసాద్, ఏజీపీ బాలగుర్రెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులు, క్రీడలతో పాటు సైన్స్‌రంగంలో కూడ రాణించాలి



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** విద్యార్థులు చదువులు, క్రీడలతో పాటు సైన్స్‌రంగంలో కూడ రాణించాలని విశ్వశాంతి హైస్కూల్ కరస్పాండెంట్ సి శ్రీనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా శనివారం జరుపుకుంటున్న సైన్స్ దినోత ్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్‌లో కరస్పాండెంట్ శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర ్యంలో విద్యార్థులు రూపొందించిన 107 వైజ్ఞానిక ప్రాజెక్టుల విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈప్రదర్శన అపుస్మా ఆళ్లగడ్డ యూనిట్ అధ్యక్షులు టీ అమీర్ బాషా హాజరై మాట్లాడుతూ సైన్స్ అంటే తెలుసుకోవడం, నేర్చుకోవడం అన్నారు. మానవజీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను, శాస్త్రజ్ఞుల కృషిని ఆయన కొనియాడారు. అనంతరం కరస్పాండెంట్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువు, క్రీడలతో పాటు సైన్స్‌లో రాణించాలని మన పాఠశాల నుండి ఎంతో మంది విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో స్కూల్ కో ఆర్డినేటర్ వరలక్ష్మీ, సైన్స్ టీచర్లు కె వి సునీల్ కుమార్, సుభాషిని, రమణ, చంద్రావతి, వెంకటలక్ష్మీ వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రాజెక్టుల రూపకల్పన తిలకించారు.

## అనారోగ్యంతో జీవితంపై విరక్తిచెంది మహిళ ఆత్మహత్య



**పాములపాడు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** పాములపాడు మండలం భానకచర్ల గ్రామానికి చెందిన సుశీలమ్మ గత కొన్ని సంవత ్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తిచెంది గ్రామసమీపంలోని తెలుగుగంగ కాల్వలోపడి ఆత్మహత్య చేసుకుంది. పాములపాడు పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ రమణ తెలిపిన వివరాల మేరకు సుశీలమ్మ కొన్ని సంవత ్సరాలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఎన్ని ఆసుపత్రులు తిరిగినా ఆమె పరిస్థితి మెరుగుపడకపోవడంతో జీవితంపై విరక్తి కలిగి ఇంట్లో ఏవరు లేని సమయంలో గ్రామ సమీపంలోని తెలుగుగంగ కాల్వలోపడి ఆత్మహత్యకు పాల్పడ్డారని కుమారుడు హరిష్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

**పలువురి నాయకుల పరామర్శః** భానకచర్ల గ్రామ ఉప సర్పంచ్ నరసింహులు భార్య సుశీలమ్మ అనారోగ్యంతో విసుగుచెంది మృతిచెందిన సంఘటనపై పలువురు నాయకులు నరసింహులు కుటుంబానికి సంతాపం వ్యక్తపరిచారు. ఆత్మకూరు ప్రముఖ వైద్యులు డా.నాగన్న, పారిశ్రామిక వేత్త అవుల వెంకటనారాయణరెడ్డి, గ్రామ నాయకులు భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, ఓబన్నగౌడ్, సుంకన్న, బండి వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు సుశీలమ్మ మృతిపట్ల విచారం వ్యక్తపరిచి నరసింహులు కుటుంబానికి ధైర్యానిచ్చారు. నరసింహులు కుటుంబంలో విషాదం అలుముకుంది. నరసింహులుకు కుమారుడు, కూతరు ఉన్నారు. వివాహం చేయాలనే సందర్భంలో సుశీలమ్మ మృతి కుటుంబంలో ఎంతో విషాధాన్ని నింపింది, గ్రామస్థులు కుటుంబానికి సంతాపం వ్యక్తపరిచారు.

## జనసేనలో చేరిన శాలివాహన సంఘం నాయకులు



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** జనసేన పార్టీ అధినేత కొణిదేల పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర/శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పివిబి సుబ్బయ్య ఆధ్వర్యంలో కర్నూలు శాలివాహన సంఘం నగర అధ్యక్షులు కెవి మధు శాలివాహన కమిటీ సభ్యులు కెసి నాగన్న, సంజీవయ్య, తిరుపతయ్య, కెవి ఆశోక్‌తో పాటు దాదాపు 100 మంది యువకులు, మహిళలు పార్టీలో చేరి సభ్యత్వం తీసుకున్నారు. వీరికి జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు జనసేన పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా చింతా సురేష్ బాబు మాట్లాడుతూ సామాన్యులకు, మధ్య తరగతి వారికి సభ్యత్వం ద్వారా భద్రత కల్పించే ఏకైక పార్టీ జనసేన పార్టీ అన్నారు. జనసేన పార్టీలో చేరిన ప్రతిఒక్కరు ఈరోజు అధికారంలో కీలకపాత్ర పోషిస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీచేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి/బోయ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్, పాణ్యం నియోజకవర్గ నాయకులు వై బజారి, కె షబ్బీర్, బి సుధాకర్, వుశేన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసికెనాల్ ఆయకట్టు కింద రబీ పంటకు నీరందిస్తాం



**పాములపాడు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** నందికొట్కూరు నుండి దిగువ ప్రాంతంలో రబీ పంట సాగుచేస్తున్న కెసి రైతాంగానికి నీరందిస్తామని ప్రాజెక్టు కమిటీ చైర్మన్ రామలింగేశ్వర్‌రెడ్డి, డీసీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డిలు అన్నారు. పాములపాడు పరిధిలోని కెసికెనాల్ లాకెన్స్‌ను పరిశీలించారు. పూడిచేర్ల నుండి ముచ్చుమర్రి వరకు రబీ పంటలను పరిశీలించారు. అందరికి నీరు అందేవిధంగా నీరు వృధాకాకుండా ప్రతిరైతుకు నీరు అందేవిధంగా చూడాలని కెసి కెనాల్ అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు నాయక్, వర్కుఇన్‌సె ్పక్టర్లు నాగేశ్వర్లు, లస్కర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామిపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగిస్తాం



**కొత్తపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం పేరు మార్పుపై ప్రజలో ఉన్న అపోహాలు తొలగిస్తామని ఎంపీడివో మేరి, ఏపీవో విమలమ్మ తెలిపారు. వారు శుక్రవారం మండల పరిధిలోని కొత్తపల్లె, నందికుంట, గోకవరం, మీరాపురం, గువ్వలకుంట్ల గ్రామాల్లో ఉపాధి హామి పథకం పేరు మార్పుపై ప్రజల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త చట్టంలో భాగంగా వేతనాలు ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తారని వందరోజుల పనిదినాలను 120 రోజులకు పెంచడం జరిగిందన్నారు. వందరోజులు పనిదినాలుపూర్తిచేసిన శ్రామిక కుటుంబాలకు సన్మానిస్తారన్నారు. ఉపాధి హామి పథకం శ్రామికులు ర్యాలీ నిర్వహిస్తు అన్ని గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.

# సీమ ఎత్తిపోతల పథకం పై ప్రభుత్వం అసెంబ్లీలో స్పష్టమైన హామి ఇవ్వాలి

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు ప్రశ్నిస్తే కూటమి నేతలు పారిపోయారనీ వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సీమ ఎత్తిపోతల పై ప్రకటన చేశారు. తాము చెప్పినందుకు సీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపారనీ, దీనిపై చంద్రబాబు నాయుడు రాష్ట్ర అసెంబ్లీలో సమాధానం ఇవ్వడం లేదనీ ఎద్దేవా చేశారు. చంద్రబాబు తీరుతో ఆరు జిల్లాకు తీరని అన్యాయం జరుగుతుంది. ఈ సమస్యను పక్కన పెట్టి, హెరిటేజ్ గురించి బాబు మాట్లతున్నారు. 654 రూపాయల ఉన్న హెరిటేజ్ షేర్ ఇప్పుడు



దాని వాల్యూ ను 338 రూపాయలకు పడిపోయింది. తిరుపతి లడ్డు వివాదం పై మాట్లాడితే బాబుకు ఇలాగే జరుగుతుంది. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఇరిగేషన్ మీద కూటమి ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదు. సీమకు రావాల్సిన 20 టిఎంసిల గురించి బాబు ఎందుకు మోనంగా ఉన్నారు. 2 లక్షల ఎకరాల నీటి కోసం చంద్రబాబు నీచ రాజకీయాలకు పాల్పడ్డారనీ తెలిపారు. సీమ హక్కు కోసం రైతులు సీమ వాసులు అడుగుతుంటే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం లో 800 అడుగులు చేరకముందే తెలంగాణ ప్రభుత్వం నీటిని తీసుకుంటుంది. బాబు ఓటుకు నోటు కేసులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అక్రమ నిర్మాణాల ప్రాజెక్టులపై మాట్లాడం లేదు. సీమ ఎత్తిపోతల పథకం పై రాష్ట్ర అసెంబ్లీ స్పష్టమైన హామిని కూటమి ప్రభుత్వం ఇవ్వాలి కర్ణాటక రాష్ట్రంలో అల్మట్టి డ్యాం ఎత్తును పెంచి 100 టిఎంసిల నీరు రాకుండా చేస్తున్నారు. దీనిపై బాబు స్పందించడం లేదు. 225 టిఎంసిల నీరు నిండిన తరువాత శ్రీశైలం ప్రాజెక్టుకు నీరును వదులుతారు. ఇదే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీటిని తోడేస్తుంటే చంద్రబాబుకు ఈసమస్యలు పట్టావా. దీని దృష్టిలో పెట్టుకొని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొస్తే చంద్రబాబు, శిష్యుడు తో కలిసి వాటిని నిలిపి వేశారు. చంద్రబాబు అన్యాయాన్ని ప్రశ్నించేందుకు కడపలో మార్చి 1వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నాం. ఈ సమావేశానికి రాయలసీమ జిల్లాకు చెందిన రైతు సంఘాలు ప్రజా సంఘాలు పాల్గొని మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. వెలుకొండ టన్నల్ చూసి తానే పూర్తి చేశానని అపద్దాలు చెబుతున్నారు. ఎవరో చేసిన పనికి తానే చేసినట్లు చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. వెలుకొండ టన్నల్ ను దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పూర్తి చేశారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సహకారశాఖ పథకాలను వేగవంతం చేయాలి

**– జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్**

**నంద్యాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధిః**

జిల్లాలోని 56 ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్)లో కంప్యూటరైజేషన్ ప్రక్రియను పూర్తిస్థాయి అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా సహకార అధికారి ఎం రామాంజనేయులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సహకార శాఖ ద్వారా అమలు అవుతున్న వివిధ పథకాల పురోగతి లక్ష్యాల సాధనపై సంబందిత అదికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని 56 ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాలు



(పీఏసీఎస్)లో కంప్యూటరైజేషన్ ప్రక్రియ పూర్తిస్థాయి అమలు కావాలన్నారు. జిల్లాకు మొత్తం 128 ఎంపీఎఫ్సీ గోదాములు మంజూరు కాగ అందులో 125 గోదాముల నిర్మాణం పూర్తి అయిందని వెల్లడించారు. 82 గోదాములకు నాణ్యత తనిఖీలు పూర్తి అయ్యాయని 62 గోదాములను సంబంధిత శాఖలకు అప్పగించాలని మిగిలిన 22 గోదాములు కూడ సభ్యులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తి అయిన గోదాములను సభ్యులు తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని అదేశించారు. అలాగే ఎరువుల పంపిణి వ్యవస్థను బలోపేతం చేయాలని పీఏసీఎస్‌ల ద్వారా సరైన నిల్వ మరియు పంపిణి నిరా ్వహక చేపట్టాలని సూచించారు. పీఏసీఎస్‌లలో డ్రోన్‌లు కొనుగోలు చేసి రైతు సభ్యులకు అందుబాటులో ఉంచే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు. సొంత భవనం లేని సహకార సంఘాలకు రూ.24 లక్షల అంచనాతో భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేసి పంపించాలని కోరారు. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు నేరుగా లబ్దిచేకూరేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

# ఏకపక్ష నిర్ణయం తీసుకుంటున్న కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

**: మున్సిపల్ ఛైర్మన్ సప్తశాల రాజేష్**



**డోన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

డోన్ మున్సిపాలిటీలో చైర్మన్కు కౌన్సిలర్లకు తెలియకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సప్తశాల రాజేష్ కౌన్సిలర్ సుంకయ్య మహేశ్వర్ రెడ్డి రమణ నాగేంద్ర లో మహిళా కౌన్సిలర్లు ఆరోపించారు శుక్రవారం మున్సిపల్ సమావేశంలో అజెండాలలోని లేని అంశాలను తీసుకువస్తూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న కమిషనర్ పైన కౌన్సిల్లో చైర్మన్ మండిపడ్డారు కౌన్సిల్ సమావేశానంతరం బయటకొచ్చి వారు పాత్రికేయులతో వాపోయారు సందర్భంగా వారు కమిషనర్ చేస్తున్న అవినీతి అక్రమాలను వారు బయటపెడతామని హెచ్చరించారు పట్టణంలో ఎక్కడ ఏ బంకు వేసిన ఏ ఇల్లు కట్టిన ఏది కట్టినప్పటికీ కమిషనర్ కి జేబు నింపాలని కౌన్సిలర్లు వాపోయారు ప్లానింగ్ ఆఫీసర్ ని అడ్డం పెట్టుకొని అవినీతికి అడ్డు లేకుండా చేస్తున్న కమిషనర్ పై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు

# డ్రగ్స్ వినియోగంతో జీవితాలు నాశనం

**- ఎక్సైజ్ సీఐ రమేష్‌రెడ్డి**




**మంత్రాలయం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;**

ప్రస్తుత సమాజంలోని విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఎక్సైజ్ సీఐ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిమాణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు అలవాట్లు అయిన డ్రగ్స్ వినియోగం, మద్యం సేవించడం, పేకాట, మట్కా తదితర అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్‌నాయక్, ప్రసాద్, లెక్చరర్‌లు పాల్గొన్నారు.

# మహానందీశ్వరునికి రూ.35 లక్షల ఆదాయం



**మహానంది, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః**

మహానందీశ్వరసా ్వమి వారికి భక్తులు సమర్పించిన హుండి కానుకల ద్వా రా రూ.35,05,573లు ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాని ్న పురస్కరించుకొని ఆలయంలోని హుండిలను భక్తుల ద్వారా లెక్కింపు చేసినట్లు తెలిపారు. యూఎస్ ఏ-1 డాలర్‌లు 2 వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ మోహన్, ఏఈవో మధు, సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, నీలకంటేశ్వర్‌రాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని బిటెక్ విద్యార్థి ఆత్మహత్య

**పాములపాడు, ఫిబ్రరి 27, ప్రభాతవార్తః**



పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన అరిఫ్ వుశేన్ (21) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తుమ్మలూరు గ్రామానికి చెందిన అరిఫ్ ఉశేన్ వైయస్ఆర్ జిల్లాలోని అన్నమయ్య ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. తల్లి ఫాతిమా బి కూలి పనులు చేస్తు కుమారున్ని చదివిస్తుంది. ఇంట్లో ఏవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కూలీ పనులకు వెళ్లి తల్లి ఫాతిమా ఇంటికి వచ్చి తలుపులు తీయగా ఫ్యాన్‌కు వెలాడుతున్న కుమారున్ని చూసి చుట్టుపక్కలవారికి సమాచారం ఇవ్వడంతో అరిఫ్ వుశేన్‌ను కిందికి దింపి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయంపై తల్లి ఫాతిమాను ఆత్మహత్యకు గల కారణాలు అడగ్గా తనకు తెలియదని ఎందువల్ల చనిపోయాడో తమకు తెలియదని ఆత్మహత్యకు గల కారణాలను కనుగొని తన కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఫాతిమా బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మొక్కజొన్న పంటపై.. అడివి పందుల దాడి..!

**రుద్రవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన గోన యేసుదాసు అనే రైతు సాగుచేసిన మొక్కజొన్న పంటలో అడవి పందులు దాడి చేయడంతో పంట పూర్తిగా ధ్వంసం అయిందని రైతు నవీన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రైతు మాట్లాడుతు రుద్రవరం గ్రామానికి సమీపంలో ఉన్న రంగారెడ్డి చెరువు ప్రాంతంలోని పెద్దబీడులో తనకు చెందిన 717 సర్వే నెంబర్‌లో గల2.45 సెంట్ల భూమిలో మొక్కజొన్న పంటను సాగు చేయడం జరిగిందని, రోజువారి క్రమంలో గురువారం రాత్రి సమయంలో అడవి పందులు మొక్కజొన్న పంటలో పడి పంటనంత పూర్తిగా ధ్వంసం చేశాయని, ఇరుగు పొరుగు రైతులతో సమాచాం అందిందని, వేలకు వేలు అప్పులు చేసి పోలానికి పెట్టానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి అందే సమయంలో అడవి పందుల దాటికి మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతినిందని వాపోయాడు. అడవి పందుల దాడిలో పంట నష్టపోయిన రైతుకు ప్రభుత్వ అధికారులు స్పంధించి తగిన ఆర్థిక



సహాయం అంధించి ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

# అంకిరెడ్డిపల్లెలో ఎన్‌టిఎల్ కంపెనీవారు 50 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణి




**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః**

కొలిమిగుండ ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె



గ్రామంలో శుక్రవారం ఎన్‌టిఎల్ కంపెనీ యాజ మాన్యం వారు గ్రామంలోని 50 పేద కుటుంబాలకు బియ్యం, చక్కెర, ఉల్లిగడ్డలు, టమోటాలు తదితర నిత్యా వసర వస్తువులు పంపిణి చేశారు. ఈసందర్భంగా




కంపెనీ యాజమాన్యం తరుపున మాధవి మాట్లాడుతూ ఎన్‌టిఎల్ కంపెనీ అనేది 2023లో ఇండియాకు వచ్చింది. ఈకంపెనీ వారు ఇండియాలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా పేదవారికి సహాయం చేయడం జరుగుతుంది. అందులో భాగంగా నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లెలో 50 మంది పేద కుటుంబాలకు నిత్యాసరవస్తులు పంపిణి చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్‌టిఎల్ కంపెనీ వారు మాధవి, నారాయణరెడ్డి, పద్మలీల, రజిత, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిత్యావసరసరుకులు అందుకున ్న నిరుపేదలు ఎన్‌టిఎల్ కంపెనీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

# కమిటి సభ్యులు సమన్వయంతో పని చేసి పార్టికి వన్నెతేవాలి

**నంద్యాల, పిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి :**

నంద్యాల జిల్లా యువ మోర్చా కమిటి సభ్యులుగా ఎన్నికైన వారు సమన్వయముతో పని చేసి పార్టికి వన్నె తీసుకురావాలని బిజెపి జిల్లా అద్యక్షులు అబిరుచి మధు కోరారు. నంద్యాల జిల్లా యువ మోర్చా జిల్లా కమిటి ఎన్నికలు జిల్లా అద్యక్షులు అబిరుచి మధు అదికారికముగా ప్రకటించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ యువతను పార్టి సిద్దాంతాల దిశగా సమీకరించి జిల్లాలో పార్టిని బలోపేతము చేయడానికి కీలక పాత్ర పోషించాలన్నారు. కమిటి సభ్యులంతా సమన్వయములో పని చేసి పార్టికి వన్నె తేవాలన్నారు. ప్రతి మండలం ప్రతిగ్రామంంలో పార్టిని బలోపేతముచేయాలని సూచించారు. యువతే దేశ భవిషత్తుని శాసించే రోజులు ఇవని యువమోర్చా



కార్యకర్తలు ప్రజల్లో నమ్మకం పెంనపొందించాలన్నారు. జిల్లా రాజకీయాల్లో యువశక్తి కీలకంగా మారుతోందని పార్టి కార్యక్రమాలను మరింత వేగవంతము చేయడంలో యువ మోర్చా ముందుండాలన్నారు. కొత్త కమిటి మరింత ఉత్సాహముతో కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువమోర్చా అద్యక్షులు వెంకటేశమాట్లాడుతూ పార్టి అశయాలను అనుగణంగా కమిటి పనిచేయాలని కోరారు.

# వివాదము రేపుతున్న డిప్యుటిడైరెక్టరు కార్యాలయం

**నంద్యాల, పిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిది :**

నంద్యాల వ్యవసాయా మార్కెట్‌యార్డు లో డిప్యుటిడైరెక్టరు కార్యాలయం మార్పు పెద్ద దూమారము రేపుతుంది. వివరాలోకి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడినపిదప నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ హరిబాబును నియమించారు. అయితే అయన చైర్మన్ అయిన పిదప గతంలో అయనకు కేటాయించిన రూము కాకుండా డిప్యుటిడైరెక్టర్లు రూమును స్వాదీనము చేసుకుని అక్కడ కూర్చు కుంటున్నారు అయితే అయన కార్యాలయంమార్పు చేయు సమయంలో డిప్యుటిడైరెక్టరు అనారోగ్యము కారణము వల్ల రెండు నెలల పాటు సెలవుల్లో ఉన్నారు. అయితే ఇటీవల అమె తిరిగి విదులకు హాజరు కావడముతో అమె చాంబరులోచైర్మన్ ఉండటము గమనించి ఏమిటి సర్ మీరు ఇక్కడ నాచాంబరులో అంటు ప్రశ్నించినట్లు సమాచారము. దీనితో తానుఈ రూమును తన చాంబరుగా మార్చుకున్నానని చెప్పడము జరిగింది. దీనితో అమె ఇది నారూం కదాసార్ అంటే నాది నీది అనేది ఇక్కడ ఏమిముందు తాను చైర్మన్‌ఎక్కడ కావాలనుకుంటే అక్కడ చాంబరు ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పిటనట్లు సమాచారము అయితే తాను ఎక్కడ కూర్చోవాలని అంటే పైన కర్చోవాలని అన్నట్లు తెలుస్తోంది. దీనికి అథితిగృహము తాళాలు ఇవ్వాలని కోరగా అది కేవలము గేస్టు హౌస్ మాత్రమే అంటు తెగేసి చెప్పిట్లు సమాచారము. దీని బట్టి చూస్తే చైర్మన్ ఇంటు డిప్యుటిడైరెక్టరు మద్య మాటల యుద్దం మొదలైనట్లు అర్థము అవుతోంది. కార్యాలయంనకు సంబందించి ఎంతోవిలువైన సమాచారము ఉన్న కూడా అమె తెలుపకుండా రూమును స్వాదీనము చేసుకోవడము




పట్ల పలు విమర్శలు వినస్తోన్నాయి. తను ఎలాంటి సమాచారము ఇవ్వకుండా స్వాదీనము చేసుకోవడము ఏమిటిని ప్రశ్నిస్తే మీ పైఅదికారులు చెప్పి మార్పు చేశామని అన్నట్లు తెలుస్తోంది. చైర్మన్ డిప్యుటి డైరెక్టరు మద్య జరిగిన సంబాషణ సోషియల్ మీడియిలో వైరల్ అవుతోంది. ఈ విషయాలన్నింటి బట్టి చూస్తే ఇక డిప్యుటిడైరెక్టరు మార్పు అవశ్యమేనా? అనే అనేమానలు వస్తున్నాయి . చూద్దాం ఏమి జరుగుతోంది.

# అగ్ని ప్రమాదాలపై అవగాహనా... లేక విద్యార్థులతో సిలెండర్లు మోయించడమా

**– అగ్నిమాపక సిబ్బంది నిర్వాహం – చోద్యం చూస్తున్న పాఠశాల యాజమన్యం**

**ఆలూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

హఠాత్తుగా ప్రమాదాలు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించేందుకు అగ్నిమాపక కేంద్రం అధికారులు ఆలూరు పట్టణంలోని సెయింట్‌మేరీష్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో డెమో నిర్వహించారు. అయితే అధికారులు అన్ని ఏర్పాట్లు వారే చేసుకోవాల్సి ఉన్నప్పటికి విద్యార్థులతో సిలెండర్లు, పైపులు మోయించడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాఠశాలలో అగ్ని నియంత్రణ మరియు ఆర్పివేత, ప్రమాద ప్రాంతాల్లో రక్షణ భవనాల భద్రత చర్యలపై ప్రజలకు విద్యార్థులకు అవగాహన సదస్సు(డెమో) ఏర్పాటు చేశారు. ఇందులో ప్రతి పని అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులచే చేయించడం ఏమిటని,




ఇందులో ఏదైన జరగరానిది జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నించారు. విద్యార్థులచే అగ్నిమాపక సిబ్బంది పనులు చేయిస్తుంటే పాఠశాల యాజమాన్యం చోద్య చూడడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అగ్నిమాపక నియంత్రణ అవగాహన ఎలా ఉన్న విద్యార్థులచే ఏర్పాట్లు చేయించడంపై సంభంధిత జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పంధించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

# ద్విచక్రవాహనాలు ఢీ ఇద్దరికి తీవ్రగాయాలు

**బేతంచెర్ల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః**

పట్టణంలోని డోన్ రహదారిలో గల నాయరా పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. రాజస్థాన్‌కు చెందిన ప్రహ్లాద్ అనే ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుడు కూరగాయాలు తీసుకొని ద్విచక్రవాహనం వెళ్తున్నాడు. హెచ్ కొట్టాల నుండి రామ మద్దయ్య అనే వ్యక్తి పనినిమిత్తం ద్విచక్రవాహనంపై బేతంచెర్లకు వస్తు పెట్రోల్ బంకులోకి వెళ్తుండగా రెండు ద్విచక్రవాహానాలు ఢీకొన్నాయి. దీంతో ప్రహ్లాదు తలకు తీవ్రగాయం కాగ, రామమద్దయ్యకు కాలువిరిగి తీవ్రగాయాలు అయ్యాయి. ఇరువురిని చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు.



# మధ్యవర్తిత్వం పై.. న్యాయవాదులతో సమీక్ష



**కర్నూల్ లీగల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**

రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మధ్యవర్తిత్వ న్యాయవాదులకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయ భవనం లో మధ్యవర్తిత్వంపై కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం హైకోర్ట్ అన్నీ కోర్టుల్లో మధ్యవర్తిత్వం ప్రవేశ పెట్టిందని తెలిపారు . ఇందులో భాగంగా 0101 2026 నుండి 0703 2026 వరకు ఉమ్మడి జిల్లాల లోని అన్ని కోర్ట్ ల నుండి మధ్యవర్తిత్వ ప్రక్రియ కొరకు కేసులు స్వీకరించబడునని తెలిపారు. వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని కక్ష దారులు తమ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సదస్సులో మధ్యవర్తిత్వ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో పాలడేయిరీపై ఫుడ్‌సేఫ్టి అధికారుల తనిఖీలు

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ పట్టణంలోని బాలజీ పాల డేయిరీని శుక్రవారం ఫుడ్ సేఫ్టి అధికారులు వెంకట రాముడు, కాశీం వలిలు అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. డెయిరీలోని పాలను సేకరించి నాణ్యతను పరిశీలించారు. అనంతరంవారు మాటా ్లడుతూ రాష్ట్రంలో కల్తీపాల నేపథ్యంలో ఫుడ్‌సేఫ్టి కమిషనర్ అదేశాల మేరకు జిల్లాలో పలు పాలడెయిరీలను తనిఖీచేయడం జరిగిందన్నారు. డేయిరీలలో సేకరించిన పాలను పరీక్షల నిమిత్తం చెన్నై ల్యాబ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. అక్కడి నుండి వచ్చిన పాల పరీక్షల నాణ్యత రిపోర్టులను బట్టీ తగిన చర్యలుంటాయని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫుడ్‌సేఫ్టి అధికారులతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు

**: వాహనాలు స్టేషన్కు తరలింపు**



**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః**

కర్నూలు జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది అమీలియా హాస్పిటల్ దగ్గర డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా పోలీసులు ముమ్మరంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ప్రధాన కూడళ్లలో వాహనాలను ఆపి బ్రీత్ అనలైజర్ల ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, వారి వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారు. "మద్యం సేవించి వాహనం నడపడం మీ ప్రాణాలకే కాకుండా ఎదుటివారి ప్రాణాలకు కూడా ప్రమాదం" అని పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

# శ్రీశైల భ్రమరాంబాదేవికి రుద్రాక్షమాల,హారం విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి27, ప్రభాతవార్త**

శ్రీశైల భ్రమరాంబాదేవి అమ్మవారికి బాపట్ల వాస్తవ్యులు కూరపాటి మాధవి మరియు కుటుంబ సభ్యులు బంగారు రుద్రాక్షమాల మరియు బంగారు హారాన్ని శ్రీ అమ్మవారికి సమర్పించారు. వీరు ఈ హారాన్ని అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో దాతలు వీటిని పర్యవేక్షకులు జి.రవికుమార్, అమ్మవారి ఆలయం ఇన్స్‌పేక్టర్ కె.మల్లికార్జునలకు అందజేయడం వీటిలో 43 గ్రాముల బంగారంతో రుద్రాక్షమాలతోపాటు త్రిశూలం, ఢమురుకం తయారు చేయించినట్లు తెలిపారు. అదే విధంగా 30గ్రాముల బంగారంతో హారాన్ని తయారు చెయించినట్లు దాతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు శేషవస్త్రాలను, ప్రసాదాలు, సంబందిత రశీదు అందజేయడం జరిగింది.

